# ప్రార్థన
# 12

## ఉపవాసం, 1

ఉపవాసాన్ని గూర్చిన ఈ ఆలోచన బహుగా వ్యక్తిగతమైనదైయుంది. ఉపవాసానికి నేను దూరస్థుడను. ... కనీసం వినోదం కొరకు దానిని అభ్యసించిన వాడనుకూడా కాను. ఇందుకు నిరుత్తరుడనే. జీవితకాలమంతా క్రైస్తవుడుగా ఉండి అరవైలో పడినవానికి యిది పాపమును సిగ్గుచేటునైయుంటుంది. మన జీవిత కాలమంతటిలో మనమందరం చేయకూడని నీచమైన పాపాలు చేసియుంటాం. చేయవలసినవి చేయక మాని – హీనమైన పాపాలు చేసియుంటాం. ఉదాహరణకు, ఉపవాసంలాటివి. అనేక సంవత్సరాలు ఉపవాసంచే ఆకర్షితుడనయ్యాను. దాన్ని గూర్చి నేను పఠించాను, మాట్లాడాను, ఉపదేశించాను, వ్రాశాను. దాన్ని ఆచరించడం తప్ప మిగిలిన అన్ని కార్యాలు చేశాను. ఈ పాఠాలు వ్రాస్తూ నేను ఉపవాసమున్నాను, అయినా క్రమంగా కాదు. నాకు యిది సిగ్గుచేటే.

విషాదకరంగా, ఉపవాసంతో నేను కేవలం పరీక్షించి చూచాను –విపత్కరమైన పరిణామాలు వచ్చాయి. T.V. ప్రసంగీకులు ఉపవాసముండి అద్భుతమైన సాక్ష్యాలు చెప్పుతారు. నేను ఉపవాసమున్న సమయాలలో "పై కప్పు పడిపోయింది," "క్రిందది ఊడిపోయింది." "శక్తిగల నాస్టాలు (breakfast) భోజనాలు" చేసే రోజుల్లో ఉపవాసాలు వెర్రిలా వినిపించాయి. ఉపవాసం కంటె మనం విందు చేసికొందాం. ఇతరుల కోర్కెలకు లోబడే ఈ దినాల్లో ఉపవాసం కంటె ఎబ్బెట్టుగా (విపరీతంగా) కన్పించేది ఏదీ ఉండదు. అయినా మన ఉపవాసానికి కారణం యిది అయ్యుండవచ్చు: ఉపవాసము ప్రార్థనకు శక్తినిస్తుంది. నేను పరీక్షించి చూచేటప్పుడు, భోజనం మానివేయడం నాకు సమస్యగా లేదు. దానివలన శారీరకంగా నాకు ఏ సమస్య కలుగలేదు. దానితో నాకు అంత మేలు కలుగలేదు. నా నిగా ఎక్కువ కాలేదు. ఆనందం "పరవళ్లు తొక్కే ఫీలింగేమో" నాకు కలుగలేదు. నా విఫలం నన్ను క్రుంగదీసింది; అది నన్ను అతిశయించేలా చేయలేదు.

అయినా, నేను ఉపవాసముండాలి! ఆత్మ యొక్క లోతులు ప్రార్థనవలననే కొలవబడతాయి. కొన్ని సంగతులు ప్రార్థన ఉపవాసాలవలననే కలుగుతాయని ప్రభువైన యేసు తెలిపారు (మార్కు 9:29). ప్రార్థనకు వేరుగా ఏ క్రైస్తవుడును ఆత్మ సంబంధమైన వీరుడు కాలేదు. అది నా జీవితానికి "చాల కొద్దిగాను, చాల ఆలస్యంగాను" ఆరంభించి నట్టుంది. అయితే వారంలో ఒక రోజు ఉండాలనుకున్నాను (కాని అలాగని నేను ప్రతిజ్ఞ చేయలేదు). ప్రార్థించుటవలన ప్రార్థించడం నేర్చుకుంటాం; ఉపవాసం ఉండడంవలన ఉపవాసముండ నేర్చుకుంటాం.

నేను మాత్రమే కాదు. కొద్దిమంది క్రైస్తవులు ఉపవాసముంటారు. కొద్దిమందైతే ఉండగోరతారు.

మనం మాట్లాడతాం, తిండి తింటాం; ఆది సంఘమైతే ఉపవాసముండి ప్రార్థించేవారు. ప్రార్థించ ప్రయాసపడే మంచి సహోదరులు కూడా ఉపవాసం ఉండడంలో ఆసక్తిని కనుపరచరు. "గొప్ప పరిశుద్ధులని చెప్పుకొంటూ, ప్రార్థనాపరులని పేరు పొందేవారు సహితం ఉపవాసముండ నిరాకరిస్తారు!" ఉపవాసం అంత ప్రీతికరంగా ఉండకపోవచ్చు, కాని క్రైస్తవ జీవితంలో అది బహు దీవెనకరమైన అనుభవమైయుంటుంది. ప్రార్థనమీద పుస్తకాలు ఉన్నాయి కాని ఉపవాసం మీద లేవు. ప్రార్థన లోపల ఉపవాసం వెలుపల. వెల చెల్లించడానికి నేను యిష్టపడుతున్నానా? నీవో? ఉపవాసం ఉండకుండ మనం ప్రార్థనలో నిజంగా ఎదుగగలమా?

ఆలోచించడానికి ఆగు! నా ప్రియ స్నేహితుడైన యుగేన్ కరోల్‌కు తన ఉపదేశాన్ని బట్టి కృతజ్ఞుడనైయున్నాను. వాస్తవానికి, ఉపవాసం తనంతటతానే పని చేయునట్టిదై ఉంటుంది. సాధారణంగాను, ఉంటుంది! గంభీరమైన అవసరతవలన కలిగే పరిస్థితిని ఉపవాసం వెంబడిస్తుంది. మన అసమర్థతను మనం ఒప్పుకొంటూ, మన పరిష్కారాల కొరకు దేవుని వైపు తిరుగుతాం. విపత్తు కలిగినప్పుడు, మనం ఏమి చేస్తాం? పని, తిండి, సెలవు తీసికొనడం మానివేస్తాం. విపత్తు కంటె మనకేదీ ప్రాముఖ్యం కాదు. హాస్పిటల్ వద్ద, ఆందోళనగా ఉన్న సమయాల్లో, కుటుంబానికి తిండి, వినోదము అనేవి పట్టవు. అది కుటుంబమే గాని, సంఘమే గాని విపత్తు వచ్చినప్పుడు – జీవితాన్ని అనుభవించడం అనేదాన్ని విడిచిపెట్టి, విపత్తును పట్టించుకుంటాం. అప్పుడు ఉపవాసం సహజమై ఉంటుంది! దినంలో తొలి భోజనానికి ఇంగ్లీషులో "breakfast" అనేదానికి యిదే ఆధారం.

ఇంకను ఆలోచించు! ఉపవాసముండక పోవడానికి మనకున్న కారణాలు సాధారణంగా ఏవైనా కావచ్చు. అవును, వేషధారణతో కూడిన ఉపవాసాన్ని ప్రభువు ఖండించాడు (మత్తయి 6:16–18). అంతేకాదు, ధర్మం చేసేటప్పుడు, బూర ఊదించు కొనడం, వీధుల మూలలలో నిలిచి దీర్ఘ ప్రార్థనలు చేయడం అనేదాన్ని కూడా ఆయన ఖండించాడు (మత్తయి 6). బైబిలు తమాషాగా ఉన్నట్టుంది. దిగజార్చుకున్న ముఖం లేక వికారంగా చేసికొన్న ముఖం "ఆత్మ సంబంధమైన దృశ్యాన్ని" చూప ప్రయత్నించడం కంటె యింకా తమాషాగా ఏదైనా ఉంటుందా? బుద్ధిహీనమైన గర్వం మనలను ఏమైనా చేస్తుంది కదా! "రోగిలా కన్పించే"ది భక్తి గలిగియున్నట్టు ఎలా కన్పిస్తుంది?

ఆత్మ సంబంధమైన తీవ్ర క్రమశిక్షణకు ఉపవాసమనేది మామూలుగా జరిగే కార్యకలాపాలను మానుకొనడమై ఉంటుంది. అది శ్రేష్ఠమైన దాని నిమిత్తం మంచిదానిని వదులుకొనడమై యుంటుంది. (శరీరం సహజంగా గెలుపొందుతుంది). ఉపవాసం శరీరంపై **ఆత్మ** యొక్క అధికారాన్ని సూచిస్తుంది. మన ఆత్మలు పెంపారేలా మన దేహాలు సమ్మతించేలా అది చేస్తుంది. దేహానికి వ్యాయామం ఎలాటిదో ఆత్మకు ఉపవాసం అలాటిదే. దాస్యపు, వాడుకయైన కార్యకలాపాలను ఉపవాసం నిలుపు చేస్తుంది. మనం "బహు తీక్షణంగా" ఉన్నట్టు ఉపవాసం ప్రకటిస్తుంది. సంపూర్ణంగా మనం దేవునిపై ఆధారపడేలా ఉపవాసం చేస్తుంది. ఉపవాసం మన దేహాలను లోనయ్యేలా చేస్తుంది; మన మనస్సులను ఆలోచించేలా చేస్తుంది.

# యేసు నామమున ప్రార్థన

## (యోహాను 14:13, 14; 15:7; 16:23-26)

> “మీరు నా నామమున దేని నడుగుదురో తండ్రి కుమారునియందు మహిమపరచ బడుటకై దానిని చేతును. నా నామమున మీరు నన్నేమి అడిగినను నేను చేతును” (యోహాను 14:13, 14).
>
> “నాయందు మీరును మీయందు నా మాటలును నిలిచియుండినయెడల మీకేది యిష్టమో అడుగుడి, అది మీకు అనుగ్రహింపబడును” (యోహాను 15:7).
>
> “ఆ దినమున మీరు దేని గూర్చియు నన్ను అడుగరు; మీరు తండ్రిని నా పేరట ఏమి అడిగినను ఆయన మీకు అనుగ్రహించునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. ఇదివరకు మీరేమియు నా పేరట అడుగలేదు; మీ సంతోషము పరిపూర్ణమగునట్లు అడుగుడి, మీకు దొరకును” (యోహాను 16:23, 24).

ఈ పాఠము కీలకమయ్యింది. మన పఠనమంతా ఏమి చెప్పాలని మనం కోరుకున్నామో, యిది దానినంతటిని సంగ్రహం చేస్తుందని నేను నిరీక్షిస్తున్నాను. ఏది ప్రార్థన, ఏది ప్రార్థన కాదు అనే విషయాన్ని యిది బోధిస్తుంది. ప్రార్థనను గూర్చిన మన రెండు (ఘోరమైన) తప్పులను యిది బయటపెడుతుంది: (1) ప్రార్థన మనలను ఓడిపో చేస్తుందని మనం నమ్ముతాం: “నేను ఒకదానికొరకు ప్రార్థించాను, దాన్ని నేను పొందలేదు” దేవునియందు విశ్వాసం లేకుండ అధిక సంఖ్యాకులు అనుమానంతో ప్రార్థిస్తారు. (2) “నీవు కోరే దేనినైనా పొందవచ్చు” ననే మంత్రంగా మనం ప్రార్థనను తలంచుతాం! ఇది విశ్వాసం కాదు, ఊహ. అంటే దేవుడు కాదు మనమే ఫలితాలను పుట్టిస్తామన్న మాట. నేను ప్రార్థించాను గనుక నేను దేనికొరకు ప్రార్థించానో అది జరుగుతుందని నమ్మడానికినీ, నా విశ్వాసానికి బదులుగా దేవుడు జవాబిస్తాడని నమ్మి ప్రార్థించడానికినీ చాలా వ్యత్యాసముంది.

### ఏది యేసు నామమున ప్రార్థించుట కాదు

యేసు నామమున ప్రార్థించుట ఏది కాదు …

(1) **ఒక అలవాటుగా.** “యేసు నామమున” ప్రతి ప్రార్థనను ఎక్కువ మంది ముగిస్తారు. యేసు లేకుండ, ఆయన నామం లేకుండ మనం ప్రార్థించలేం. అయితే, “యేసు నామమున” ప్రార్థించడం అంటే, ఆయన నామమున దాన్ని ముగించడం అని మాత్రం అర్థం కాదు. క్రైస్తవుడు ఆలోచించేది చెప్పేది, చేసేది సమస్తం “యేసు నామముననే” అయ్యుండాలి (కొలస్సీ. 3:17). “యేసు నామమున” - ప్రార్థించకుండగనే ఒకడు తన ప్రార్థనను

“యేసు నామమున” ముగించవచ్చు. యేసు నామమున ప్రార్థన అంటే ఆ పేరును తెలియజేయడం లేక ప్రకటించడం కంటె ఎక్కువైనది – అది ఆత్మ సంబంధమైన వాస్తవం.

(2) **ఒక ఆజ్ఞ.** ప్రార్థన విన్నపమే గాని అధికార పూర్వకంగా అడిగేది కాదు. క్రీస్తు నామమున అడిగే హక్కు క్రైస్తవులకున్నట్టు కొందరు పట్టింపు లేకుండ ఉపదేశిస్తారు. ప్రార్థననేది మనవి చేసికొనడం విన్నవించుకొనడమేగాని అడగడం కాదు. ప్రార్థన అనేది నిస్సహాయత. ప్రార్థన ఆజ్ఞాపిస్తుందనే తలంపు ప్రార్థన అనే భావననే ఖండిస్తుంది. అది హాస్యాస్పదం. ప్రార్థనచే దేవుడు బందీగా పట్టబడడు. సంఘం ఒకప్పుడు తన పాపాన్ని ఒప్పుకొంది; ఇప్పుడు దానికి హక్కున్నట్టు చెప్పుకొంటుంది. తప్పు దేవునిది కాదు సంఘానిదే. ప్రార్థనకు దేవుడు మాత్రమే బదులిస్తాడు. మనకు ఏమి కావాలో దాన్ని పొందే సాధనంగా ఆయన ఎన్నడు తగ్గింపబడడు. “నా చిత్తము నెరవేరును గాక” కాదు “నీ చిత్తమే సిద్ధించును గాక” అనేది ప్రార్థన. స్వార్థపరత్వం, అధికారం, గుర్తింపు అనేవి ప్రార్థనకు వ్యతిరేకమైనవి. వారి ప్రార్థనలన్నిటికి వారి సహాయంలోను వారి షరత్తుల ప్రకారం బదులివ్వడానికి దేవుడు పూటపడియున్నట్టు అనేకులు ఆలోచించడం బహు వింతగా ఉంటుంది! ప్రార్థనను గూర్చి బహుగా ఉద్రేకించే ఆలోచనలుంటాయి. విశ్వాసంతో విన్నవించుకో, కాని అధికార పూర్వకంగా అడుగకు. దేవుడు కేవలం ఆయన కృపామహదైశ్వర్యంనుండి మాత్రమే ప్రసాదిస్తాడు.

## యేసు నామమున ప్రార్థన ఏది

యేసు నామమున ప్రార్థించడం ఈ క్రిందివాటితో కూడియుంది:

(1) **అహమును పరిత్యాగం చేస్తుంది.** మరొకరి పేరట ప్రార్థించడమంటే పూర్ణంగా అహమును పరిత్యాగం చేయడమే ఔతుంది. ప్రార్థన అహమును స్థాపించుకొనడమై ఉండదు – అది తన్ను తాను ఉపేక్షించుకొనడమే అయ్యుంటుంది. ప్రార్థన కేవలం నిస్సహాయులకు మాత్రమే. ప్రార్థనయందు వ్యక్తి సంపూర్ణంగా దివాలా తీసినట్టు గుప్తమైయుంటుంది. ఆయన పేరట ప్రార్థించడమంటే, మనలనుండి మనం విడిపించు కున్నట్టు ఔతుంది. ఇప్పుడు యేసునకు, మరియు యేసునకు మాత్రమే చెందినవారంగా మనం యిప్పుడు విడుదల పొందియున్నాం.

(2) **యేసు యొక్క అంగీకారం.** ప్రభువైన యేసు మన ప్రతినిధియై ఉంటాడు. ఎవడును దేవుని సముఖానికి వెళ్లలేడు. గనుక, ప్రార్థనలన్నీ ప్రభువైన “యేసు నామముననే” వెళ్లి తీరాలి. ఆయన మాత్రమే దేవుని గొర్రెపిల్ల. క్రైస్తవులు ఒకే కారణం, ఒకే క్రయధనాన్ని బట్టి దేవుని సింహాసనం యెదుట ధైర్యంగా నిలుస్తారు: అది ప్రభువైన యేసు రక్తం యొక్క యోగ్యతయే (హెబ్రీ. 4:14–16). “యేసు నామమున” ప్రార్థించడమంటే – వహించిన నామం క్రింద ప్రార్థించడమే. “యేసు నామమున” ప్రార్థించడమంటే – అది యొక పవిత్రమైన అప్పగింత, ఒక పరిశుద్ధమైన ఆధిక్యత. ప్రభువైన యేసు అక్షరార్థంగా తన నామాన్ని మనకు అనుగ్రహించాడు! ఇది నిత్యమైన హక్కు.

(3) **దేవుని ఘనపరచడం.** యోహాను 14:13, 14 చదువు. తండ్రిని మహిమపరచ డానికి మాత్రమే యేసు మనలను ఆశీర్వదిస్తాడు! “అడుగుడి మీకియ్యబడును” అని

అబద్ధ ప్రవక్తలు మొదటి భాగాన్ని మాత్రమే ప్రకటిస్తారు – "తండ్రి కుమారునియందు మహిమపరచబడుటకై" అనే రెండవ భాగాన్ని వారు అలక్ష్యం చేస్తారు. ఇది వ్యత్యాసమైన పటాన్ని చిత్రిస్తుంది. స్వార్థపరమైన ప్రార్థన దానికేమి కావాలో అడుగుతుంది; విశ్వాస సంబంధమైన ప్రార్థన దేవుని మహిమపరచడంతో అక్కర కలిగియుంటుంది.

(4) **క్రీస్తుతో ఏకీభావం.** మన లేఖన భాగాలు యోహానులో ఉన్నాయి. అపరిమితమైన ఈ వచనాలు – ప్రభువైన యేసు తండ్రిని మహిమపరచడం, పరిశుద్ధాత్మను వాగ్దానం చేయడం, ద్రాక్షావల్లియందు, వాక్యమందు, ఆయనయందు నిలిచియుండాలనే హెచ్చరికల సందర్భంలో కన్పిస్తాయి. చర్చనీయాంశం "నిలిచియుండడం." "యేసు నామమున" ప్రార్థించడం ఆయనతో సంపూర్ణమైన ఏకీభావంనుండి వస్తుంది! యేసునందు మాత్రమే పరిశుద్ధుడగు దేవునిచే మనం అంగీకరింపబడతాం. యేసునందు మాత్రమే ధైర్యంగా మనం దేవుని యెదుట నిలుస్తాం.

(5) దేవుని చిత్తానుసారంగా ప్రార్థించడం. ప్రార్థన వినడం అనేది దేవుని చిత్తానికి పరిమితి చేయబడినట్టు కూడా యోహాను బయలుపరచాడు (1 యోహాను 5:14, 15). పతనమైన జ్ఞానహీనుడగు నరమాత్రుడు, అనంతుడు సర్వశక్తుడగు దేవుని అధిగమించాలని ఎందుకు కోరుకుంటాడు? దేవుని చిత్తమే మనకు అత్యంత ఆశీర్వాదమును, ఆశ్రయ స్థానమునైయుంటుంది. దేవుని చిత్తానికి వెలుపల ప్రార్థించడం అవివేకం. "నీ చిత్తము సిద్ధించును గాక" అనే దానిమీద ప్రభువైన యేసు ప్రార్థనలు కేంద్రీకరించబడ్డాయి. యేసు నామమున ప్రార్థించడమంటే, ఆయనవలె ప్రార్థించడం, ప్రభువువంటి స్వభావంతో, ఆయన ఏమి ప్రార్థిస్తాడో అలా ప్రార్థించడమని అర్థం.

(6) **నిరీక్షణతో ప్రార్థించడం.** ప్రార్థన స్తోయికుల పరిత్యాగం కాదు. ప్రార్థన దేవునిని విషయంలోనికి తెస్తుంది. "నేను కోరేదంతా నీవు నాకు యిస్తావా?" అని ఒక బిడ్డ తండ్రిని కోరాడు. "లేదు, నేను నీకు సమస్తం యిస్తాను!" అని తండ్రి బదులిచ్చాడు. విన్నపం తప్పుదైతే, "లేదు" అని దేవుడు అంటాడు. సమయం తప్పుదైతే, "నిమ్మళించు" అని దేవుడంటాడు. విన్నపం సరియైనదైతే, సమయం తగినదైతే, మనం రైటు. "వెళ్లు" అని దేవుడంటాడు. మనం తప్పయితే, "ఎదుగు" అని ఆయన అంటాడు. వాస్తవంగా, జవాబు పొందిన ప్రార్థన యొక్క గొప్ప ఉత్సాహం మనం కోరింది కాదు – గొప్ప అణకువతో కూడిన ఆనందం జరిగే పనిలో దేవుని చూడడం. దేవుడు నా జీవితంలో పని చేస్తాడు. ప్రార్థనలో గొప్ప ఆశీర్వాదం ఏది దేవుడు యిస్తాడో అది కాదు, కాని దేవుడు తానే దీవెనయై ఉండడం! ఒకడు "యేసు నామమున" ప్రార్థించునప్పుడు, అతడు గాఢమైన నిరీక్షణతోను, ఎదురు చూపుతోను ప్రార్థించాలి.

## ప్రార్థనలో స్వస్థత

మీలో ఎవనికైనను శ్రమ సంభవించెనా? అతడు ప్రార్థనచేయవలెను; ఎవనికైనను సంతోషము కలిగెనా? అతడు కీర్తనలు పాడవలెను. మీలో ఎవడైనను రోగియై యున్నాడా? అతడు సంఘపు పెద్దలను పిలిపింపవలెను; వారు ప్రభువు నామమున అతనికి నూనె రాచి అతని కొరకు ప్రార్థనచేయవలెను. విశ్వాససహితమైన ప్రార్థన ఆ రోగిని స్వస్థపరచును, ప్రభువు అతని లేపును; అతడు పాపములు చేసినవాడైతే పాపక్షమాపణనొందును. (గనుక) మీ పాపములను ఒకనితోనొకడు ఒప్పుకొనుడి; మీరు స్వస్థతపొందునట్లు ఒకనికొరకు ఒకడు ప్రార్థనచేయుడి (యాకోబు 5:13-16).

ఈ లేఖనం ఎంతో చెప్పుతుంది! ప్రార్థన నిశ్శబ్దాన్ని పారద్రోలుతుంది. ఇంతకు ప్రార్థన అంటే యిదే. అది అవసరతను ఎరుకపరచడం, ఎరుగుటయునే. జీవితాన్ని ప్రార్థన అతి లోతైన స్థాయికి తెస్తుంది. అందువలన, ప్రతి ప్రార్థనయు స్వస్థపరచు ప్రార్థనయే – అది నా స్వస్థత కొరకు కావచ్చు, నీ స్వస్థత కొరకూ కావచ్చు. ప్రార్థన స్వస్థతకు విశ్వాసపు మూలమైయుంటుంది. "ప్రార్థన గొప్ప కార్యం సాధిస్తుందనేది" స్వస్థపరచే సందర్భంలోనే. ప్రార్థనలో ఆరోగ్యము స్వస్థత యిమిడియున్నాయి, అయినా ఈ లేఖన భాగము అపార్థం చేయబడింది, తప్పుగా బోధింపబడింది, దుర్వినియోగం చేయబడింది కూడా. దేవుడు స్వస్థపరచగలడు గనుక ఆయన స్వస్థపరచి తీరవలసిందేనని చారిస్‌మాటిక్ అంటాడు. చారిస్‌మాటిక్ కానివాడైతే, దేవుడు స్వస్థపరచగలడు గాని ఆయన స్వస్థపరచడు అని నమ్ముతాడు! ఇద్దరూ తప్పే. దేవుడు స్వస్థపరచుతాడు! విశ్వాసంవలన! ప్రార్థన ద్వారా!

(1) యేసు బాగుచేయువాడు. నశించినదానిని వెదకి రక్షించడానికి ఆయన వచ్చాడు (లూకా 19:10). "పాపాన్ని దుప్పటి క్రిందికి ఊడ్చడానికి" లేక ఏదీ తప్పులేదని మనలను ఒప్పించడానికి మనకు యింకొక "గురువు" అక్కరలేదు. ఏదో యొకటి భయంకరంగా తప్పని మనకు బాగా తెలుసు. మనకు రక్షకుడు అవసరమని మనకందరికి తెలుసు! ఎలాటి రక్షకుడో! యేసు క్రీస్తు లోకం యొక్క బాగుచేయు శక్తియైయున్నాడు! యేసు క్రీస్తు ఒక్కడు మాత్రమే లోకాన్ని బాగుచేయు శక్తియైయున్నాడు! స్వస్థత ఆరంభమయ్యేది యిక్కడ. సంఘము స్వస్థపరచు సమాజమైయుండాలని ప్రభువు కనిపెట్టుతున్నాడు. ఇక్కడ ఆత్మలు రక్షింపబడి జీవితాలు మార్పునొందుతాయి. మన జీవితంలో ఒక్క భాగాన్ని మాత్రమే ప్రభువు ముట్టి తక్కినది అంతా స్వస్థపడకుండ ఆయన విడిచిపెట్టడు. యోహాను 5:14లోని పక్షవాయువుగలవానితో, "ఇకను పాపము చేయకుము" అని ప్రభువు చెప్పాడు. ఇంటి పైకప్పులోనుండి క్రిందికి దించబడినవానితో, "నీ పాపములు క్షమింపబడియున్నవి" అని చెప్పి ప్రభువు తన శ్రోతలను ఆశ్చర్యపరచాడు (లూకా 5:18-26). మనుష్యులు కేవలం భౌతికమైన స్వస్థతనే వెదికారు, ప్రభువైన యేసైతే ఆత్మ సంబంధమైన స్వస్థతను కూడా ప్రసాదించాడు. మనం అడిగేదానికంటె ఆయన ఎల్లప్పుడు అధికంగానే యిస్తాడు.

(2) మన నవ ప్రపంచం సైకాలజీ ప్రభావం క్రింద ఉంది. సంఘాలు దైవశాస్త్రం కంటె ఎక్కువగా – మనోతత్వ శాస్త్రాన్ని ప్రసంగిస్తున్నాయి. నిజమైన స్వస్థత దైవశాస్త్రం (బైబిలు సత్యం)నుండి మాత్రమే వస్తుంది. ఆరోగ్యమైన దేహంతోనున్నవాడు తన ఆత్మను పోగొట్టుకొన్నవాడుగా ఉండవచ్చు. ఒక దురలవాటును పోగొట్టుకున్నవాడు, దానికంటె చెడ్డమైన మరి ఏడు దురలవాట్లకు లోనైయుండవచ్చు! వ్యక్తిత్వాన్ని, శీలమని తికమక చెందకూడదు. మనోతత్వ శాస్త్రం మనిషి యొక్క ఆత్మను చదువనేరదు. నశించిన పాపులకు క్రొత్త జన్మ కావాలి, నూతన హృదయం, నూతన జీవం కావాలి! ఇది సువార్త సందేశం. ప్రభువైన యేసు మనకు కొద్ది మార్పును ప్రసాదించాడు – ఆయన మనకు నూతన సృష్టిని ప్రసాదిస్తాడు (యోహాను 3:3, 5, 7; 2 కొరింథీ. 5:17). యేసు సమృద్ధియైన జీవమైయున్నాడు (యోహాను 10:10; 14:6). ఇల్లులేని మనిషికి ప్రసంగీకునికంటె ఎక్కువగా తెలుసు. సువార్తికుడు, గొప్ప సదుద్దేశంతో, అతనికి ఒక ఉద్యోగం సంపాదించి పెడతానన్నాడు. ఇల్లులేని ఆ మనిషి, జ్ఞానంగా బదులిస్తూ, "నాకు ఉద్యోగం అవసరం లేదు – నాకు ప్రభువు కావాలి"

అని అన్నాడు. ఉద్యోగం యొక్క స్థలాన్ని అతడు వద్దనుకోలేదు; అతడు తన లోతైన గాఢమైన అవసరతను ఒప్పుకొంటున్నాడు. యాకోబు “సంఘపు పెద్దలను పిలిపించు … సంఘాన్ని పిలిపించు … సత్యము, విశ్వాసం కొరకు పిలిపించు” అన్నాడు. దేహంలో నీవు స్వస్థపరచబడునట్టు, ఆత్మ సంబంధంగా నీవు సరిపడు. మనుష్యుడు చేసే గొప్ప తప్పు జీవితాన్ని తన చేతులలోనికి తీసుకొనడమే.

ఆయన స్వస్థపరచలేనివాడైనప్పుడు, దేవునికి ప్రార్థించడం ఎందుకు? దేవుడు రోగులను బాగుచేయలేనివాడైనప్పుడు, తన ఆత్మీయులను పోగొట్టుకొనినవారిని ఆదరించలేనివాడై ఉంటాడు. ప్రార్థనయందు విశ్వాసమున్న హృదయంలో, దేవునినుండి కలిగే స్వస్థతయందు విశ్వాసముంటుంది. తమకు తాముగా సహాయం చేసికోలేనివారికి దేవుడు సహాయం చేస్తాడు. తమకు తాము సహాయం చేసికొనగలవారికి కూడా దేవుడు సహాయం చేస్తాడు.

(3) మనకు ప్రార్థనయందు ఎదుగుదలయు పరిపూర్ణతయు కావాలి. మనం స్వస్థతపొందక పోవడానికి కారణం మనకు మనం మాట్లాడుకునేదానికి బదులు మనకు మనమే వింటున్నాం. సున్నితమైన మాటలు వినడం “దయజూపే పక్షం” కలిగియుండడమే. మనకు మనం మాట్లాడుకొనడం యాకోబు 5ను స్థిరపరచినట్లౌతుంది. పిల్లతనపు ప్రార్థనలో మనం అడుక్కొంటాం, నోటికి వచ్చినవి పలుకుతాం. అధికార పూర్వకంగా అడుగుతాం. దేవుని మంత్రగాడైయుండగోరతాం. అప్పటికి అప్పుడే పరిష్కారాలు కోరతాం, అనుకూలంగా త్రిప్పుకునే ప్రార్థనలను ప్రార్థిస్తాం. నిజమైన ప్రార్థనలో పెద్దలను పిలిపిస్తాం. సంఘ సమాజమందు నమ్మికయుంచుతాం, దేవుని మన జీవితాల్లోనికి ఆహ్వానిస్తాం. క్రైస్తవులు ప్రార్థించుట ప్రధానమైన పనియు, ఏకైక ఆధిక్యతయునైయుంది.

స్వస్థపరచబడునట్లు ప్రార్థించండి అని యాకోబు అన్నాడు. అద్భుతాలు నిలిచిపోయినా, ప్రార్థన ప్రయోజనకరమైయుంటుంది. 2 తిమోతి 4:20లో గొప్ప పాఠం బోధించబడింది: “… త్రోఫిము రోగియైనందున అతని మిలేతులో విడిచి వచ్చితిని.” పౌలు ఈ పత్రికను వ్రాస్తూ, అతడు ఈ మాటలు పలికాడు. అతడు అద్భుతాలు చేసేవాడే! అద్భుతమైన హస్తాలతో త్రోఫిము బాగుపరచబడలేదు. అతడు ప్రార్థన యొక్క దయకు విడిచిపెట్టబడ్డాడు. విశ్వాసపు స్వస్థతలు అద్భుతమైన భావంలో అంతరించాయి, అయితే స్వస్థతకొరకైన ప్రార్థన యింకను విస్తరింపజేయబడింది! ప్రార్థించండి!

“ప్రభువా, నేను ప్రార్థనయందు నమ్మికయుంచను.
నేను నీయందు విశ్వాసముంచుచున్నాను.
విశ్వాసంతో ప్రార్థన చేయ నాకు నేర్పించండి.”